క్లుప్తంగా

ఆస్పత్రి సూపరింటెండెంట్‌గా ఇందిర ప్రియాంక



మాట్లాడుతున్న చింతపల్లి ప్రాంతీయ ఆస్పత్రి సూపరింటెండెంట్ ఇందిర ప్రియాంక

చింతపల్లి: చింతపల్లి ప్రాంతీయ ఆస్పత్రి సూపరింటెండెంట్‌గా లాలం ఇందిర ప్రియాంక మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఆస్పత్రి సూపరింటెండెంట్‌గా ఇప్పటి వరకూ పనిచేసిన వైద్యురాలు ప్రభావతిపై పలు ఫిర్యాదుల నేపథ్యంలో ఆమెను ఆ బాధ్యతల నుంచి తప్పించిన విషయం తెల్సిందే. ఈ విషయంలో పాడేరు ఎమ్మెల్యే విశ్వేశ్వరరాజు ప్రభుత్వాన్ని నిలదీయడంతో పాటు ఉన్నతాధికారులకు నేరుగా ఫిర్యాదులు చేశారు. దీనిపై స్పందించిన ఉన్నతాధికారులు తాత్కాలికంగా ఆస్పత్రి సూపరింటెండెంట్‌గా ఇందిర ప్రియాంకను నియమించారు. ఆమె మంగళవారం అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమెను సహచర వైద్యులు , తదితరులు అభినందించారు.

యూకలిప్టస్ కర్రల స్వాధీనం



స్వాధీనం చేసుకున్న యూకలిప్టస్ కర్రల లోడు ఉన్న ట్రాక్టర్

అడ్డతీగల: ఎటువంటి అనుమతులు లేకుండా కిమ్మూరు వద్ద యూకలిప్టస్ కర్రలతో వెళ్తున్న ట్రాక్టర్, బొలేరో వాహనాలను రాజవొమ్మంగి అటవీ రేంజ్ అధికారులు మంగళవారం పట్టుకున్నారు. రాజవొమ్మంగి నుంచి అక్రమంగా ఏలేశ్వరం ప్రాంతానికి ఈ యూకలిప్టస్ కర్రలను తరలిస్తున్నట్టు గుర్తించారు. ఎటువంటి అనుమతి పత్రాలు లేని కారణంతో రెండు వాహనాలను స్వాధీనం చేసుకొని కిమ్మూరులో ఉంచారు.

9 మంది పేకాటరాయుళ్ల అరెస్టు



ఎస్‌ఐ రామకృష్ణ

వై.రామవరం(అడ్డతీగల): వై.రామవరం మండలంలోని చవిటిదిబ్బలు గ్రామ శివారులో పేకాట శిబిరంపై మంగళవారం దాడి చేసి తొమ్మిది మంది పేకాటరాయుళ్లను అరెస్ట్ చేసినట్టు ఎస్‌ఐ రామకృష్ణ తెలిపారు. వీరి నుంచి రూ.8,790 నగదు స్వాధీనం చేసుకున్నట్టు చెప్పారు. సంఘటనా స్థలం నుంచి మరికొంతమంది పేకాటరాయుళ్లు పరారైనట్టు చెప్పారు. మండలంలో ఎక్కడైనా పేకాట, జూదం, కోడిపందాలు వంటి నిర్వహిస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్‌ఐ రామకృష్ణ హెచ్చరించారు.

ఘనంగా గంగాదేవి అమ్మవారి ఉత్సవం



బారులు తీరిన భక్తులు

కశింకోట: మండలంలోని జి. భీమవరంలో గంగాదేవి అమ్మవారి ఉత్సవం మంగళవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా చుట్టుపక్కల గ్రామాల నుంచి ప్రజలు ఎక్కువగా తరలివచ్చి బారులు తీరి దర్శించుకున్నారు. చీరలు, రవికెలు, అరటి గెలలు వగైరా రూపాల్లో అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. జనసేన పార్టీ నాయకుడు భీశెట్టి రాంకీ, తెలుగు రైతు రాష్ట్ర అధికార ప్రతినిధి గొంతిన శ్రీనివాసరావు, టీడీపీ మండలాధ్యక్షుడు కాయల మురళీధర్ తదితరులు పూజలు చేశారు.

వినూత్న రీతిలో విద్యాబోధన



టైగర్‌ను చూపుతూ పాఠాలు బోధిస్తున్న ఉపాధ్యాయుడు రాము

మాకవరపాలెం : తూటిపాల ప్రాథమికోన్నత పాఠశాలలో వినూత్న రీతిలో బోధన సాగిస్తున్నారు. నూతన టెక్నాలజీని వినియోగిస్తూ విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధిస్తున్నారు. మంగళవారం పాఠశాల హెచ్‌ఎం కె.రాము అగ్మెంటెడ్ రియాలిటీ(ఏఆర్) ద్వారా విద్యార్థులకు పాఠాలు చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏఆర్ టెక్నాలజీతో లేనిది ఉన్నట్టు చూపించొచ్చన్నారు. ఈ టెక్నాలజీతో బెంగాల్ టైగర్ మన వద్దే ఉన్నట్టు చూపుతూ బోధన చేశారు.
ఈ విధమైన బోధనతో విద్యార్థుల హాజరు శాతం పెరగడమే కాకుండా సులభంగా అర్థమయ్యేందుకు దోహద పడుతున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



డుంబ్రిగుడలోని ప్రధాన జంక్షన్‌లో బంద్ నిర్వహిస్తున్న అఖిల పక్షం నాయకులు



బంద్‌లో పాల్గొని మద్దతు తెలుపుతున్న ఎమ్మెల్సీ కుంభా రవిబాబు



పెదబయలులో రోడ్డుపై కూర్చొని నినాదాలు చేస్తున్న అరకు మాజీ ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ, అఖిల పక్ష నేతలు



చింతపల్లిలో మానవహారం

మన్యం బంద్ విజయవంతం



రింతాడలో ఆందోళన చేస్తున్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు, నేతలు



వి.ఆర్.పురంలో ఆందోళన చేస్తున్న నాయకులు



రంపచోడవరంలోని బంద్‌లో పాల్గొన్న ఎంపీపీ శ్రీదేవి, జెడ్పీటీసీ వెంకటలక్ష్మి, నాయకులు



అడ్డతీగలలోని ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద పోలీసు పహారా



మర్రిపాలెంలో రోడ్డుపై పడుకొని నిరసన తెలుపుతున్న జెడ్పీటీసీ నూకరాజు, నేతలు



చింతూరులో రోడ్డుపై భోజనాలు చేసి నిరసన వ్యక్తం చేస్తున్న ఆదివాసీ జేఏసీ నాయకులు

- పటిష్టంగా మన్యం బంద్
- స్తంభించిన రవాణా వ్యవస్థ, మూతపడిన దుకాణాలు
- బంద్‌కు గిరిజన,ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీల మద్దతు
- తరలివచ్చిన గిరిజనం



ముంచంగిపుట్టులో మూతపడిన దుకాణాలు



ఎటపాకలో బంద్ పాటిస్తున్న సీపీఎం, గిరిజన సంఘాల నాయకులు



కూనవరంలో నిరసన తెలుపుతున్న నాయకులు

డుంబ్రిగుడ: గిరిజన చట్టాలు, హక్కులపై స్పీకర్ అయ్యన్నపాత్రుడు చేసిన వ్యాఖ్యలకు నిరసనగా మన్యంలో మంగళవారం చేపట్టిన బంద్ విజయవంతమైంది. ఇందులో భాగంగా అన్ని వర్గాల ప్రజలు, సంఘాల మద్దతుతో బంద్ పటిష్టంగా జరిగింది. తెల్లవారు జామున 5 గంటల నుంచే వైఎస్సార్‌సీపీ, గిరిజన సంఘం, సీపీఎం నేతలు, జేఏసీ నాయకులు రోడ్లపైకి వచ్చి బైఠాయించి, నిరసన కార్యక్రమాలు చేశారు. వ్యాపారులు స్వచ్ఛందంగా దుకాణాలు మూసివేసి బంద్‌కు మద్దతు తెలిపారు. పాఠశాలలు తెరవలేదు. చాలా చోట్ల ఆర్టీసీ సర్వీసులు నిలిపివేశారు. ప్రైవేట్ రవాణా వ్యవస్థ స్తంభించింది. రహదారులు నిర్మానుష్యంగా మారాయి. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు చేపట్టారు.

అయ్యన్నపాత్రుడు గిరిజనులకు క్షమాపణ చెప్పాలి

ఈ సందర్భంగా వివిధ రాజకీయ పార్టీల నాయకులు, గిరిజన సంఘం, ప్రజా సంఘాల ప్రతినిధులు మాట్లాడుతూ ఆదివాసీ చట్టాలను ఉపసంహరించాలని, స్పీకర్ అయ్యన్నపాత్రుడు వ్యాఖ్యలు చేయడం దారుణమన్నారు. గిరిజనులకు అవహేళన చేస్తూ మాట్లాడిన అయ్యన్నపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అయ్యన్నపాత్రుడు అసెంబ్లీ సాక్షిగా గిరిజనులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. భూబదలాయింపు చట్ట సవరణ పేరుతో ఆయన చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని, దీనిపై కూటమి ప్రభుత్వం, సీఎం చంద్రబాబు స్పష్టమైన వైఖరిని ప్రకటించాలన్నారు. అయ్యన్నపాత్రుడిపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. బంద్‌కు మద్దతు తెలిపేందుకు శివారు ప్రాంతాల నుంచి గిరిజనులు తరలివచ్చారు.

➡ మండల కేంద్రంలోని చేపట్టిన మన్యం బంద్‌కు వైఎస్సార్‌సీపీ, గిరిజన సంఘం, సీపీఎం, యూటీఎఫ్, అల్లూరి సీతారామరాజు యువజన సేవా సంఘం తదితర పార్టీలు పూర్తిగా మద్దతు తెలిపాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కుంభా రవిబాబు మండల కేంద్రంలో నిర్వహించిన బంద్‌కు మద్దుతు తెలిపారు. ఆయన మాట్లాడుతూ గిరిజన హక్కుల పట్ల, 1/70 చట్టం పట్ల అవగాహన లేని స్పీకర్ అయ్యన్నపాత్రుడు అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. మండల పార్టీ అధ్యక్షుడు పి.పరశురాం, గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు టి.సూర్యనారాయణ, సీపీఎం నేత పోతురాజు, పోతంగి, గుంటసీమ సర్పంచ్‌లు వి.వెంకటరావు, గుమ్మా నాగేశ్వరరావు, నాయకులు శ్రీరాములు, సూర్యప్రకాష్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అనంతగిరి(అరకులోయటౌన్): మండలంలో జరిగిన బంద్‌లో ఎంపీపీ శెట్టి నీలవేణి, జెడ్పీటీసీ సభ్యుడు గంగరాజు, సర్పంచ్‌లు అప్పారావు, సన్యాసిరావు, కొండలరావు, కృష్ణ, దేవన్న, ఎంపీటీసీలు మితుల, తవిటి నాయుడు, అశోక్, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు సూర్యనారాయణ, వివిధ పార్టీల నాయకులు కృష్ణమూర్తి, సుందర్ రావు, శాంతి, చంటిబాబు పాల్గొన్నారు.



చింతపల్లిలో బంద్‌కు మద్దతు తెలుపుతున్న గిరిజన మహిళలు



బోసిపోయిన చింతపల్లి ఆర్టీసీ కాంప్లెక్స్

ముంచంగిపుట్టు: మండలంలో జరిగిన బంద్‌లో వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు పద్మారావు, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి జగబంధు, గిరిజన సంఘం నేతలు శ్రీను, త్రినాథ్, నర్సయ్య, సర్పంచులు రమేష్, గంగాధర్, నీలకంఠం, వర్తక సంఘం అధ్యక్షుడు ప్రసన్నకుమార్, వలంటీర్ల సంఘం అధ్యక్షుడు దేవా తదితరులు పాల్గొన్నారు.

గిరిజన చట్టాల జోలికొస్తే ఖబడ్దార్: అరకు మాజీ ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ

పెదబయలు: మండలంలో చేపట్టిన బంద్‌కు అరకు మాజీ ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివాసీ చట్టాలను అవహేళన చేస్తూ స్పీకర్ అయ్యన్నపాత్రుడు చేసిన వ్యాఖ్యలపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గతంలో టీడీపీ పాలనలో చంద్రబాబు 97 జీవో తీసుకొచ్చి గిరిజన ప్రాంతంలో బాక్సైట్ తవ్వకాలకు ప్రయత్నిస్తే.. ఆ తరువాత అధికారంలోకి వచ్చిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 97 జీవోతో పాటుగా అనుబంధ జీవోలను పూర్తిగా రద్దు చేశారని గుర్తు చేశారు. అయితే ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మరలా గిరిజన చట్టాలు సవరణ చేసేందుకు కుట్ర చేస్తోందన్నారు. గిరిజన చట్టాలు జోలికొస్తే ఖబడ్దార్ అని హెచ్చరించారు.

వంట–వార్పూ కార్యక్రమం చేసి రోడ్డుపైనే భోజనాలు చేశారు. అఖిలపక్షం నాయకులు జర్సింగి బాలంనాయుడు, మజ్జి చంద్రుబాబు, సందడి కొండబాబు, వంతాల ఆనందరావు, కొంటా సూర్యనారాయణ. పాంగి సింహాచలం, బొండా సన్నిబాబు, దేవరాజు, కోడ సింహాద్రి, లోయితాస్, పోతురాజు, చిట్టయ్య, మత్స్యలింగం, మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

జి.మాడుగుల: మండల కేంద్రంలో జరిగిన బంద్‌లో ఎంపీటీసీ విజయకుమారి, సన్యాసిదొర, మండల సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు రామకృష్ణ, వైస్ ఎంపీపీ సత్యనారాయణ, సర్పంచ్‌లు రాంబాబు, కొండబాబు, గిరిజన నేతలు ధర్మన్నపడాల్, మత్స్యరాజు, పండుబాబు, రాంబాబు, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

గూడెంకొత్తవీధి: మండలంలో జరిగిన బంద్‌లో ఎంపీపీ బోయినకుమారి, సర్పంచ్ లక్ష్మి, వైస్ ఎంపీపీ దేముడు, నాయకులు బొబ్బిలి లక్ష్మణ్, గిరి, విష్ణుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

చింతపల్లి: మండల కేంద్రంలో జరిగిన బంద్‌లో ఎంపీపీ అనూషాదేవి, జెడ్పీటీసీ బాలయ్య , మాజీ ఎంపీపీ మచ్చమ్మ, సర్పంచ్‌లు పుష్పలత, లలిత, ఎంపీటీసీలు జయలక్ష్మి, మాజీ ఏఎంసీ చైర్మన్ హలియారాణి, వైస్ ఎంపీపీ కృష్ణారావు, నాయకులు గంగన్నపడాల్, చిన్నయ్యపడాల్, ధనుంజయ్, చిరంజీవి, పోతురాజు తదితరులు పాల్గొన్నారు.

కొయ్యూరు: మండలంలో జరిగిన బంద్‌లో జెడ్పీటీసీ వారా నూకరాజు, ఎంపీటీసీలు బి.అప్పారావు, సత్యనారాయణ, వైస్ ఎంపీపీ అంబటి నూకాలు, నాయకులు పోతురాజు, ప్రసాద్, దేముడు, సూరిబాబు, కృష్ణ, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

రంపచోడవరం: మండల కేంద్రంలో జరిగిన బంద్‌లో ఎంపీపీ బందం శ్రీదేవి, జడ్పీటీసీ సభ్యురాలు పండా వెంకటలక్ష్మిలు మాట్లాడుతూ గిరిజన చట్టాలపై స్పీకర్ అయ్యన్నపాత్రుడు అనుచిత వ్యాఖ్యలు చేయడం దారుణమన్నారు. గిరిజన సంస్కృతి, సంప్రదాయాలు, ఆదివాసులను రక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. కూటమి ప్రభుత్వం గిరిజన చట్టాలను నీరుగార్చే ప్రయత్నాలు చేసే అడ్డుకుంటామన్నారు. సర్పంచ్‌లు మంగా బొజ్జయ్య, వడగల ప్రసాద్, ఎంపీటీసీ కుంజం వంశీ, నాయకులు దుర్గాప్రసాద్, రామారావు, కిరణ్, ఏసు, రామకృష్ణ, బాపిరాజుదొర తదితరులు పాల్గొన్నారు.

అడ్డతీగల: మండలంలో బంద్ విజయవంతమైంది. సిఐ నరసింహమూర్తి, ఎస్‌ఐ వినోద్ పర్యవేక్షించారు.

చింతూరు: మండలంలో జరిగిన బంద్‌లో ఆదివాసీ జేఏసీ డివిజన్ చైర్మన్ జల్లి నరేష్, నాయకులు సురేష్, వెంకట్, కృష్ణయ్య, నారాయణ, సీతారామయ్య, బ్రహ్మయ్య, నగేష్, నాగార్జున, లక్ష్మణ్, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

కూనవరం: మండలంలో జరిగిన బంద్‌లో ఎంపీపీ పాయం రంగమ్మ, జెడ్పీటీసీ గుజ్జా విజయ, వైఎస్సార్‌సీపీ నాయకులు ఆవుల మరియాదాస్, గుజ్జాబాబు, వివిధ పార్టీల నాయకులు అనిల్, రమేష్, అర్జున్, మోహన్‌రావు, పెంటయ్య, సీతారామయ్య, బొర్రయ్య, కరకరాజు పాల్గొన్నారు.

ఎటపాక: మండలంలో జరిగిన బంద్‌లో నాయకులు అర్జున్ ఐవి, అజయ్, బాలకృష్ణ, రామారావు,రాము, వెంకట్రావు, సూరిబాబు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

వి.ఆర్.పురం: మండలంలో జరిగిన బంద్‌లో పలు పార్టీల నాయకులు సంతోష్, బాలు, రామరావు, జయరాజు తదితరులు పాల్గొన్నారు.

రాజవొమ్మంగి: మండలం జరిగిన బంద్‌లో నాయకులు బాలకృష్ణ, సూరిబాబు, అచ్చారావు, సర్పంచ్ జగన్నాథం, సూరిబాబు, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.



చిలకలగెడ్డ వద్ద ధర్నా చేపడుతున్న వైఎస్సార్‌సీపీ, సీపీఎం నాయకులు



ముంచంగిపుట్టులో అయ్యన్నపాత్రుడుకి వ్యతిరేకంగా నిరసన చేస్తున్న పార్టీల నేతలు,గిరిజనులు..



జి.మాడుగులలో బంద్ నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు,ఆదివాసీ ప్రజా సంఘాల నాయకులు




చింతపల్లిలో నిరసనలు చేస్తున్న వైఎస్సార్‌సీపీ, గిరిజన సంఘం, అఖిల పక్షం నాయకులు

గ్రామాల్లో పడకేసిన పారిశుధ్యం



జీకే వీధిలోని ప్రధాన రహదారిలో చెత్తకుప్పలు

- రోజుల తరబడి తొలగించని చెత్త
- దుర్వాసన, ఈగలు, దోమలతో సతమతం
- స్థానికుల ఇబ్బందులు
- పట్టించుకోని అధికారులు



సీలేరులో డ్రైనేజీల దుస్థితి

గూడెంకొత్తవీధి: కూటమి ప్రభుత్వం చేపడుతున్న స్వర్ణాంధ్ర- స్వచ్ఛదివస్ కార్యక్రమం ప్రకటనలకే పరిమితమైంది... పారిశుధ్యం మెరుగుకు చర్యలు తీసుకుంటామని చెబుతున్న అధికారుల మాటలు నీటిమూటలుగానే మారాయి. అధికారుల నిర్లక్ష్యం వల్ల గ్రామాల్లో ఎక్కడ చూసినా చెత్త కుప్పలు దర్శనమిస్తున్నాయి. మండల కేంద్రంలోని ప్రధాన మార్గాలు, వీధులన్నీ అధ్వానంగా మారాయి. కాలువల్లో పూడిక పేరుకుపోయి, చెత్త తొలగించకపోవడంతో దుర్వాసనతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముక్కుమూసుకొని రాకపోకలు సాగిస్తున్నారు. ఈగలు, దోమల బెడద ఎక్కువైందని, రోగాలు ప్రబలుతున్నాయని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మండల కేంద్రంలో పేరుకు పోయిన చెత్త కుప్పల చెంత నుంచే అధికారులు రాకపోకలు సాగిస్తున్నా పట్టించుకోవడం లేదంటున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని వారు కోరుతున్నారు.

శిథిలావస్థలో కాలువలు

సీలేరు: సీలేరు మేజర్ పంచాయతీలో పలుచోట్ల కాలువలు శిథిలావస్థకు చేరుకున్నాయి. మురుగు నీరు రహదారులపై ప్రవహిస్తుండడంతో దుర్వాసనతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. దోమలు వ్యాప్తి చెంది అనారోగ్యానికి గురవుతున్నామని స్థానికులు చెబుతున్నారు. తక్షణమే పంచాయతీ అధికారులు స్పందించి పాడైన డ్రైనేజీలను బాగుచేయాలని కోరుతున్నారు.

నిఘా నీడలో ఘాట్‌రోడ్, జంక్షన్‌లు

మాడుగుల: మండలంలో ఘాట్‌రోడ్ జంక్షన్‌లో నాలుగు సీసీ కెమెరాలు, మాడుగుల పట్టణం ప్రధాన కూడలిలో 5 సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. ఈ జంక్షన్‌లో రాత్రిపూట మద్యం తాగి గొడవలు సృష్టించడం జరగడంతో వీటిని అరికట్టడానికి ఎస్‌ఐ. జి. నారాయణరావు ఆధ్వర్యంలో ప్రత్యేక సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. నిత్యం ప్రయాణికులతో రద్దీగా ఉండే ఈ జంక్షన్‌లో దొంగతనాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. వాహన చోదకులు కూడా తమ వాహనాలు స్పీడుగా నడపడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. ఆకతాయిగా వాహనాలు నడిపేవారిని గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకోవడానికి పోలీసులు ముందుజాగ్రత్తగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నారు. దీంతో జంక్షన్‌వాసులు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు ఇకపై తావులేదని ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

రహదారి భద్రత నిబంధనలు పాటించాలి

- పాడేరు మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ వాసు



అన్నవరంలో వాహనచోదకులతో మాట్లాడుతున్న పాడేరు మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ వాసు

చింతపల్లి: వాహనదారులు ప్రతి ఒక్కరూ రహదారి భద్రత నిబంధనలు పాటించాలని, దీంతో ప్రమాదాలను నివారించవచ్చని పాడేరు మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ కోడి వాసు అన్నారు. రహదారి భద్రత వారోత్సవాల్లో భాగంగా చింతపల్లి మండలంలో అన్నవరం, లోతుగెడ్డ, లంబసింగి, తాజంగి తదితర గ్రామాల్లో ఆయన మంగళవారం పర్యటించారు. వాహనచోదకులతో సమావేశమయ్యారు. ట్రాఫిక్ నిబంధనలు, రహదారి భద్రతపై అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ వాహనచోదకులు విధిగా వాహన రికార్డులను తమ వెంట ఉంచుకోవాలన్నారు. మితిమీరిన వేగంతో పాటు మద్యం సేవించి వాహనాలు నడపడం వలన ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. ప్రతి వాహనచోదకులు ట్రాఫిక్ నిబంధనలు అనుసరించి ప్రయాణించాలని సూచించారు. గ్రామస్తులు, సిబ్బంది పాల్గొన్నారు.

మోదమాంబకు వెండి ఆభరణాల బహూకరణ

మాడుగుల రూరల్ : మండలంలో ఎం.కోడూరు మోదమాంబ అమ్మవారికి దాతలు సహకారంతో తయారు చేయించిన వెండి సింహాలను మంగళవారం ఆలయంలో సర్పంచ్ గొల్లవిల్లి సంజీవిరావుకు అందజేశారు. జాలంపల్లి గ్రామానికి చెందిన గొర్లె శ్రీనివాసరావు, కొండాజీ దంపతులు కుమారులు అనుదీప్, శ్రీలత దంపతులు, దిలీప్, శేషు దంపతులు కలిసి అరకిలో వెండిని, ఎం.కోడూరు గ్రామానికి చెందిన విశ్రాంత ఎస్‌ఐ పోతిన వెంకటరమణ, త్రివేణి దంపతులు కుమార్తెలు లక్ష్మీప్రసన్న, సౌజన్య పావు కిలో వెండి, కొప్పుశెట్టి రాజ్‌కుమార్ లక్ష్మీ దంపతులు అరకిలో వెండిని సమర్పించారు. ఈ వెండితో తయారు చేసిన వెండి సింహాల బొమ్మలను సర్పంచ్ సంజీవిరావుకు అందజేశారు. వీటిని అమ్మవారికి అలంకరించారు.

హృద్రోగ సమస్యలపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న డాక్టర్ సాయికిషోర్ రెడ్డి

చింతూరు: స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో గుండె సంబంధిత వ్యాధులపై స్థానికులు , ఆశ వర్కర్లకు మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆస్పత్రి సూపరింటెండెంట్, ఫిజీషియన్ డాక్టర్ సాయికిషోర్ రెడ్డి మాట్లాడుతూ గుండెకు సంబంధించి ఏదైనా సమస్య తలెత్తితే వెంటనే ప్రభుత్వాసుపత్రికి తీసుకురావాలని సూచించారు. గుండెనొప్పి వచ్చిన రోగులకు గోల్డెన్ అవర్‌లో ప్రాణాలు నిలిపేందుకు ప్రభుత్వాసుపత్రిలో ఇంజక్షన్ అందుబాటులో ఉందన్నారు. ఈ సౌకర్యాన్ని అవసరమైన సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గైనకాలజిస్ట్ డాక్టర్ శశికళాదేవి, చిన్న పిల్లల వైద్యనిపుణులు డాక్టర్ శ్రీహర్ష, డాక్టర్ స్పందన తదితరులు పాల్గొన్నారు.